

# నా పులులూ..! నా నేస్తాలూ..!

**షికారి కథ**

**మహారాష్ట్రలోని నాటి మాహోర్ సంస్థానానికి వారసుడు రాజేమధుకర్ దేశ్‌ముఖ్ తన 88వ ఏట చెబుతున్న అనుభవాలు యివి. వాటిని జె.పి. వైద్య పొందికగా కూర్చి, దానికో చిత్రాన్ని సమకూర్చి నవ్య పాఠకులకు అందిస్తున్నారు.**

**1933వ సంవత్సరం...! మే నెల 14వ తేదీ...! ...నల్లటి పొడుగాటి నాల్కలు చాచిన కాళరాత్రి...! ... మా 'హవేలీ' చుట్టూ ఇంకా చిక్కటి నీడల్లా వ్యాపించిన రాత్రి...! తెల్లవారితే నా 'ఉపనయనం'...! నా అందమైన నిగనిగలాడే నల్లటి కురులకు ఛుట్టీ...! నేను మెల్లగా కళ్ళు చికిలించి చూశాను. కిటికీ లోంచి అలికిడి లేని 'అశ్వశాల' కన్పించింది....**

"గుర్రాలు నిలబడే పడుకుంటాయి చిన్నదొరగారూ..!" అని రాజా షికారీ చెప్పిన మాటలు జ్ఞాపకం వచ్చాయి. ఏ అలికిడీ లేదు అనుకునేంతలోనే 'పారా... హుష్షా...ర్' అన్న గొంతు చీకటి రాత్రిలో ప్రతిధ్వనించింది. అది 'బుఢణ్ జమాదార్' గొంతు...! నా కళ్ళల్లోని 'నిద్ర' లేచిపోయింది.

దర్బారు హాల్లో నగిషీ కర్ర స్తంభాల మీది దీపాలు ఆరిపోయి వున్నాయి. అక్కడక్కడో 'మహల్' వెలుగుతుందింకా...! దాని నీడ చిత్రవిచిత్రంగా కదులుతున్నది ఎదుటి గోడమీద... నిజంగానే నీడలు విచిత్రంగా ఉన్నాయి...! ఎడమవైపు గదిలో ఏదో అలికిడి...! చెవులు రిక్కించి విన్నాన్నేను...! కుర్చీ కదిలిన చప్పుడు...! కాగితాల రెపరెపలు...!! నాన్నగారు ఎప్పట్లా లేచి చదువుకుంటున్నారు... నేను లేచానన్నది ఎలా తెలిసిందో ఏమో... వచ్చారు. ఆయన ధీర గంభీరమైన గొంతు నన్ను పలకరించింది.... ఆప్యాయంగా... ప్రేమతో...

... 'చారా...?'

... 'ఊ...!'

... 'మీకో గమ్మత్తు చూపిస్తాను... వస్తారా?'

ఆయన గంభీరమైన మొహంలో సన్నటి దరహాసం.. నా కళ్ళనిండా కుతూహలం... పెద్ద మంచంమీది నుంచి మెల్లగా కిందికి దిగాను. నాన్నగారు చేతిలోని లాంతరు వత్తిని ఇంకాస్త పెద్దది చేసి, మరో చేత్తో నన్ను పొదివి పట్టుకొని దక్షిణం వైపు గల గదికేసి తీసుకెళ్ళారు. గొళ్ళెం తీసి – తలుపులు జాగ్రత్తగా తీశారు.. మెల్లమెల్లగా... సావధానంగా...! లాంతరును పైకి ఎత్తి, నావైపు చూసి కళ్ళతో 'ఇషారా' చేశారు... 'అటుకేసి చూడండి...' అని.

మూలలో ఏదో కదిలినట్లైంది.... ఒకటి కాదు..! రెండు నీడలు...!! దూది ముద్దల్లా...!!! ఒకదాన్నొకటి అంటి పెట్టుకుని భయంగా, కంగారుగా తిరుగుతున్న నీడలు...! నాన్నగారు దగ్గరికెళ్ళారు. ఆ రెండు ముద్దల్లాంటి నీడలు 'ఛీత్కారం' చేస్తూ, చిన్న

చిన్న తీక్షణమైన పళ్ళతో బెదిరించాయి... నేను గబుక్కున నాన్నగారి వెనక నక్కాను. నాలో ఎక్కడలేని ఉత్కంఠత...! చెవులు రిక్కించి, ముక్కు రాసుకుంటూ 'పిల్లుల్లా' చప్పుడు చేస్తున్నాయి అవి.

నాన్నగారు వాటి ఒళ్ళు నిమిరి, సౌమ్యంగా నవ్వారు.

"...చూశారు కదా...! ఇక పదండి' –

తల తిప్పి వెనక్కి తిరిగి కుతూహలంగా చూస్తున్న నన్ను తీసుకొని గది బయటకు వచ్చి – జాగ్రత్తగా గొళ్ళెం పెట్టారు. ఏమీ అర్థం కాకుండా అయోమయంగా చూస్తున్న నన్ను ఎత్తుకొని చెప్పారు.

'అవి... పులి కూనలు...!' అన్నారు నా వీపు నిమురుతూ.

'ఎక్కడినుంచి వచ్చాయి?'

...'దరాఠీ నుంచి...! రాత్రి మీ చిన్నన్నయ్య (బల్వంత్‌రావ్) తెచ్చారు... అడవిలో తిరుగుతున్నాయి అనాథలుగా...!'

...'చాలా చిన్నగా వున్నాయి కదూ?'

...'ఊ! చిన్నవే...! మీలాగే...! మహా అయితే 15 రోజులవో, నెలవో కావచ్చు...'

ఆయన మళ్ళీ పుస్తకం తెరిచారు, లాంతరు టేబులు మీద పెట్టి.. ఆ లావాటి పుస్తకం పేరు చదివాను... 'బృహత్ స్తోత్ర రత్నాకర్'! నా చిన్ని మెదడు నిండా ఆలోచనలు ముసురుకున్నాయి... ఇంకా తెల్లారని నీలి నీడల్లాంటి చీకటిలా...!

నాన్నగారి మాటలు గింగురుమన్నాయి చెవుల్లో... 'చిన్నవే! మరి...! మీలాగే...'

తల్లిలేని పిల్లలం...!

మెల్లగా మేడమీదికి వెళ్ళాను. చీకట్లో లీలగా కన్పిస్తున్నాయి దట్టంగా చెట్లు... దూరంగా... 'కోట'...! ఇంకా దూరంగా ఉన్న 'రేణుకా మాతా మందిరం'లోంచి గంటల చప్పుడు ఎంతో స్పష్టంగా, ఎంతో కర్ణానందంగా విన్పించింది.

"టింగ్...! టింగ్...!! టింగ్...!!!"

గంటల మృదుమధుర నాదంతోపాటు చల్లటి పిల్లతెమ్మెర సీతాఫలాల వనంలోంచి వచ్చి పలకరించింది... అమ్మ నా మొహంమీద అరిచేతులతో మెల్లగా నిమిరినట్లు అన్పించి నాకెందుకో చప్పున కళ్ళకు నీళ్ళొచ్చాయి...

'హు!... తల్లిలేని 'పులి కూనలు' కూడా ఏడుస్తాయా ఏమిటీ?'

మా 'హవేలీ'లో 'షికార్' అంటే అందరికీ ప్రాణం... పెద్దన్నయ్య 'భావూసాహెబ్' అంటే మా

జాగీరు అంతటా 'హడల్'...! అందరూ ఆయన్ను 'మాలిక్' (దొరా) అనే వాళ్ళు... పొరపాటునైనా తల ఎత్తి మాట్లాడేవాళ్ళు కారు... 'అవున'న్నా - 'కాదన్నా' జవాబు తల వూపే చెప్పేవాళ్ళు... అవునూ అంటే పైకి క్రిందికీ తల వూపటం...! కాదు అంటే ... కాసేపు ఆగి... అడ్డంగా..అదీ మెల్లమెల్లగా తల వూపటం...

(షోలే సినిమాలో గబ్బర్‌సింగ్ పేరుకున్న 'భీతి'...! గబ్బర్‌సింగ్ పేరు చెప్తేనే పిల్లలు జడుసుకునేవారు... అయితే తేడా..! గబ్బర్ అంటే భయం..! ఆ భయంలో 'ఆదరణ, భక్తి లేవు - భావూసాహెబ్‌కు 'గబ్బర్ సింగ్' పర్సనాలిటీ, ధీరగంభీరమైన గొంతు ఉండేది కాని. దోపిడీ లక్షణాలు లేవు... పైగా గబ్బర్‌సింగ్ సాహిత్యం, సంగీతం అంటే ఎప్పుడు పడి చచ్చాడు?)

జాగీరులో 'దౌరా'లకూ, 'షికార్'లకూ వెళ్ళనప్పుడు ఆయన దర్బారు హాల్లోని పెద్ద మడత కుర్చీలో వాలి కూర్చుండి - మా జమీందారీ కాయితాలు చూస్తూనో, లేదా పక్క స్టూల్ మీది వెండి 'పాన్‌దాన్' (తమలపాకులూ, వక్కలూ, లవంగాలూ గట్రా సామాగ్రి ఉన్న మా ఖాన్‌దానీ వెండి షాన్‌దాన్) లోంచి అడకత్తెర తీసుకొని వక్క ముక్కలు తెంపుతూ, తీక్షణమైన చూపులతో నలువైపులా గమనిస్తుండేవాడు. ఆయన 'నజర్'లోంచి ఏదీ తప్పేది కాదు.

షికార్ అంటే ప్రాణం అనే, వేటకోసం పడిచచ్చే వాళ్ళను ఏరికోరి మా 'హవేలీ'లో ఆశ్రయమిచ్చేవాడు. షికారీ రాజా, టొహెల్‌సింగ్‌లు ఇలా వచ్చి చేరినవాళ్ళే. రాజా 'గోచీ' కట్టుకొని మహోర్ గుట్టల్లో చిన్నచిన్న షికార్లు చేసేవాడు... అయితే అద్వితీయమైన 'షికారీ'... టొహెల్‌సింగ్ మా 'కొలువు'లో రాకముందు ప్రపంచ యుద్ధంలో 'సిపాయి'గా పనిచేశాడు.... రంగాసింగ్, కాసింఖాన్... ఇంకా ఎందరో మా హవేలీలో నమ్మకమైన బంటుల్లా కాదు... ఇంటి మనుషుల్లా ఉండేవాళ్ళు...!

> రాజా ఓ పులి కూన మెడమీద చర్మం పట్టి లేపి, జాగ్రత్తగా వొళ్ళో పెట్టుకొని 'పాల దూది'ని దాని నోట్లో పిండే వాడు...

వాళ్ళంతా పొద్దున్నే లేచి - మా 'ఆయుధాల గది'లో చేరి ముచ్చట్లు చెప్పుకుంటూ 'తుపాకుల'ను శుభ్రం చేసేవాళ్ళు...! ముచ్చట్లయినా ఏమిటీ? అన్నీ 'షికారు' ముచ్చట్లే...!!

పొద్దున్నే ఒక 'లోటా'లో పాలు తీసుకొని 'రాజాషికారీ' - 'టొహెల్‌సింగ్' పులికూనలున్న ఆ గదికి వెళ్ళేవాడు. అడుగులో అడుగులేస్తూ నేనూ వాళ్ళ వెనుకే పరిగెత్తేవాడిని. చిన్నన్నయ్య బల్వంత్‌రావ్ ఓ 'సాసర్'లో కాసిన్ని పాలు పోసి - అందులో దూది ముంచి పులి కూనల నోట్లో కూరే ప్రయత్నం చేశాడు. అవి బెదిరిపోయాయి. తప్పించుకొని, కంగారుగా అటూఇటూ పరుగెత్తసాగాయి. రాజా ఓ పులికూన మెడమీద చర్మం పట్టి లేపి, జాగ్రత్తగా వొళ్ళో పెట్టుకొని 'పాల దూది'ని దాని నోట్లో పిండేవాడు... ముందు కాస్తంత బిత్తరపోయినా - పాల రుచి చూసి 'పుచుక్.. పుచుక్...' అని అవి చప్పరించసాగాయి.

నేను ధైర్యంగా వాటి తలపై చేత్తో నిమురుతూ... 'అవి పాలు...! తాగూ.. తాగూ...'అన్నాను.. క్షణంలో పాల లోటా ఖాళీ అయింది.

నా మాట విన్నాయి అవి...! ఎంతైనా తల్లిలేని పిల్లలంగా మేము..!

వాటి 'ముఖమల్' లాంటి మెత్తటి శరీరంపై చేతులు తిప్పుతూ, వాటితో ఆడుకోవడం నాకు చాలా ఇష్టం...! నా ప్రియమైన ఆట అది...! మెల్లమెల్లగా అవి ఒళ్ళు చేశాయి... పసుపు రంగు చర్మం మీద సన్నటి పొడుగాటి నల్లటి చారలు మిలమిలా మెరిసిపోయేవి... చిన్నచిన్న బుల్లి చెవుల మీద తెల్లటి మచ్చలు ఎంతో అందంగా కన్పించేవి... చాలా ముద్దుగా, గారాబంగా అవి ఇంట్లో తిరగసాగేవి... వుత్తుత్తి పోట్లాట చేసేవి...కుర్చీల కిందికో, అల్మైరాల వెనక్కో నక్కేవి.. పరదాల చాటున దాగుడు మూతలాడేవి...

చిన్నయ్య దగ్గర నాకు చనువు ఎక్కువ...! అస్తమానం ఆయన వెంటే నీడగా కదిలేవాడిని...!

ఆయన చెప్పేవాడు... 'అదిగో.. చూడండి..! కాస్త లావుగా, బొద్దుగా వుందే? అది 'మగ'ది... దాని తల చూడండి... నిండుగా అందంగా లేదూ? పంజాలు కూడా పెద్దవే... కాని వీడు మహా బద్ధకస్తుడులా వున్నాడు.. పడుకున్న చోటినుండి కాస్తంతైనా కదలడు... అదే.. ఆ 'ఆడకూన' చూడండి... ఎంత చలాకీగా తిరుగుతున్నదో...'


# అధికబరువుండే స్త్రీలకు సిజేరియన్ తప్పనిసరి ?!

అధికశాతం స్త్రీలు అధికబరువు వలన ప్రెగ్నెన్సీతో బాటు
డెలివరీ సమయంలో కూడాఎన్నో సమస్యలకు గురవుతారు.
మరిన్ని వివరాలకు వచ్చే వారం ఈ శీర్షికను చదవండి.

ప్రతి శుక్రవారం సాయంత్రం 5-50 ని॥లకు డాక్టరు గారి సలహాలను
మాటీవి 'సంజీవిని' ప్రోగ్రాంలో చూడవచ్చు.

CLINIC 2000
*Makes the difference*

**Himayathnagar :** 203, Sai Datta Arcade
Besides Mitra Agencies Maruti Show Room,
Himayathnagar, Hyderabad-500 029.
Ph : 5566 9595, 5561 5599, 2763 5522 www.clinic-2000.com

**The only Medical Center for Overweight & Laser Hair Removal**

వెనకనుండి నాన్నగారి నవ్వు వినిపించింది... ఆయన ఎప్పుడు వచ్చి చేరారో మాకు తెలియదు... నన్ను దగ్గరకు తీసుకొని అన్నారు... 'అవును! నిజం! ఎంతైనా అబ్బాయిలకన్నా అమ్మాయిలే బుద్ధిమంతులు...! ఈ మొండి 'మగ కూనగాడు' బద్ధకస్తుడూ... దాదాలా ప్రవర్తిస్తున్నాడు...' అని కాసేపు '...మీలాగ కాదు..!' అన్నాడు నా కళ్ళల్లో చూసి...!

మగ పులికూనకు 'నరగా' అనీ – ఆడ పులికూనకు 'మోతీ' అని నామకరణం చేశారు నాన్నగారు. వాటి 'ముద్దు ముచ్చట్ల'కు అంతు వుండేది కాదు.. అవి 'మాకూ' – 'హవేలీ'కి అలవాటుపడ్డాయి... అసలు అది మా హవేలీ కాదు... వాళ్ళ 'హవేలీ' అయిపోయింది... వరండాలో, మెట్లమీద, చెట్ల నీడలో ఇష్టం వచ్చినట్లు తిరిగేవి... ఆటలాడేవీ...!

వేసవి 'మాహోర్'లో కాస్త తీవ్రంగానే ఉండేది. అందులోనూ మేడమీది గదులు కాస్త వేడి ఎక్కువే. పులులకూ – వేడికీ చుక్కెదురు. అవి 'వేడి'కి తట్టుకోవు. మా హవేలీలో 'నేల మాళిగ' (సెల్లార్) చల్లగా – ఏసిలా – వుండేది. వాటిని 'నేలమాళిగ'లో ఉంచాం... వేసవి అంతా నాకూ వాటికీ 'నేలమాళిగ'లో 'ఆటల హరివిల్లు'లా సాగిపోయింది.

నాన్నగారు చాలా నిక్కచ్చి మనిషి...!

ఓరోజు చెప్పారు.. 'నరగా' – 'మోతీ'లు పెరుగుతున్నారు. వాటికి మాంసాహారం మొదలుపెట్టడం మంచిదేమో?

దర్బారు హాల్లోనే ఏవో ఫైళ్ళు చూస్తున్న పెద్దన్నయ్య 'భావూసాహె గారు తలెత్తి చూసి సలహా ఇచ్చారు... 'బజారునుండి మేకమాంసం తెచ్చి వాటికి పెట్టకండి... జబ్బు చేయగలవు... 'షికార్' చేసి తాజా మాంసం తినిపించడం మంచిది'.

'షికార్' అన్న మాట వినగానే 'రాజాషికారీ' – 'టెహెల్‌సింగ్' మొహంలో వింత వెలుగులు వెలిగాయి.... మొహామొహాలు చూసుకొని నవ్వుకుంటూ 'ఇషారా'లు చేసుకున్నారు.. మనసుల్లో ఎగిరి గంతేసి ఉంటారు.. జంగల్లోకి వెళ్ళి షికార్ చేయడానికి మంచి 'అధికారిక'మైన నెపం దొరికింది వాళ్ళకు... వినయంగా వంగి 'జీ! హుజూర్! అలాగే...' అనేశారు... భావూసాహెబ్ ముందు తలఎత్తి మాట్లాడే దమ్ములెవరికీ?

ప్రతిరోజూ పొద్దున్నే – పక్కనే ఉన్న అడవికి వెళ్ళటం – షికార్ చేసి కుందేళ్ళనో, జింకనో, అడవి పందినో తీసుకురావటం మా 'హవేలీ'లోని 'షికారీ'ల దినచర్య అయిపోయింది... వాళ్ళకూ, నరగా – మోతీలకూ ఇష్టమైన దినచర్య!

మా 'నరగా' – 'మోతీ'లకు పసందైన ఫైవ్‌స్టార్ హోటల్‌ను మించిన విందులు ప్రారంభమయ్యాయి. ప్లేట్‌లోన చిన్ని చిన్ని మాంసం ముక్కలను ముందుగా అవి వాసన చూసేవి. క్షణాల్లో 'ఆదరా బాదరా' లాగించేవి. ఒక్క ముక్క మిగలకుండా లాగించేవి. అన్ని అడవి జంతువుల్లోనూ వాటికి అడవి పంది మాంసం ఎంతో ఇష్టం. ఆ 'స్పెషల్ డిష్' వచ్చిందంటే చాలు.. ప్లేట్ మొత్తం నాకిపడేసి, ఇంకా అడుగున ఏమైనా మిగిలిందేమో అని పంజాతో ప్లేట్‌ను తిప్పి మరీ చూసేవి.

వాటి పక్కా 'మాంసాహారీ తత్వం' గమనించి నాన్నగారు ముసిముసిగా నవ్వేవారు. 'తిండిపోతులూ' అని వీపుపై నిమిరి మరీ ముద్దుచేసేవారు. 'మనలాగే మంచి తిండి టేస్ట్ ఉందిరోయ్ వీటికి' అని నేను అనుకునేవాడిని.

రోజులు గడిచాయి...! నెలలు గడిచాయి...!!

'నరగా' – 'మోతీ'లూ పెరిగారు... వాటి అల్లరీ పెరిగింది... వాటి అరుపులతో, ఆటలతో, గాండ్రింపులతో, 'మస్తీ'తో హవేలీ మారుమ్రోగసాగింది. 'ఇంట్లో పులుల స్వైరవిహారం' ... 'జనాన్‌ఖానా'లో మెల్లమెల్లగా 'కలకలం' మొదలుకాసాగింది... పులులే...! పెంచుతున్నాం...! ఎంత ముద్దుముచ్చటైనా హవేలీలో ఏమరుపాటుగా వున్నప్పుడు అవి దాడిచేస్తే ఎలా? అన్న భయం, ఆదుర్దా... మెల్లమెల్లగా, సౌమ్యంగా ఐతేనేం వ్యక్తం కాసాగింది.

అందరూ కూర్చుండి నింపాదిగా ఆలోచించారు. హవేలీలో తూర్పు వైపున్న లావాటి గోడలున్న గదుల్లోకి కదిలించడం మంచిది అన్న నిర్ణయానికొచ్చారు. ఆ గదులకానుకొని వున్న 'బైఠక్' (కూర్చుండే గది)ను విభజించి గట్టి ఇనుప గజాలతో – ఓ బోనులాంటిది – తయారు చేశారు. గదికి బోనుకూ మధ్య – చక్రాలున్న – కదిలే తలుపులనూ ఏర్పాటు చేశారు... అంతా సిద్ధమయ్యాక 'నరగా' – 'మోతీ'లు కొత్తింటికి తరలి వచ్చేశారు. ఇన్నాళ్ళూ బురఖాలో, జనాన్ ఖానాలో – కేవలం 'హవేలీ'వాసం చేసే వాళ్ళకే పరిమితమైన 'పులుల జంట' కాస్త బోనులోకి వచ్చి, రోడ్డున పడ్డట్టయింది....

అప్పటికి మాహోర్ ఇంకా ఎదగని కుగ్రామమే!

మా 'హవేలీ'లో పులుల్ని పెంచారన్న వార్త అంచెలంచెలుగా చుట్టుపక్కలంతా వ్యాపించిపోయింది. ప్రజలు తండోపతండాలుగా రాసాగారు వాటిని చూడటానికి. వాళ్ళను అదుపు చేయడం మా నౌకర్లకు ఎంతో కష్టమయ్యేది... తలప్రాణం తోకకు వచ్చేది వాళ్ళకు...



## చిచ్చరపిడుగు

వాస్తుశాస్త్ర సినిమా చూసిన వాళ్లకి ఈ కుర్రాడు బాగానే గుర్తుంటాడు. ఆ సినిమాలో దయ్యాలతో మాట్లాడే ఈ కుర్రాడి పేరు ఎహసాస్ ఖన్నా. రెండున్నరేళ్ళ వయసులోనే ఒక యాడ్ ఫిల్మ్‌లో నటించాడు. తరువాత ఒక టి.వి. సీరియల్‌లో కూడా యాక్ట్ చేశాడు. పెద్దగా టేకులు తినకుండా, పాత్రని అర్థం చేసుకుని నటిస్తాడు ఈ ఖన్నా. థియేటర్‌కి వెళ్లి సినిమా చూస్తూ పాప్‌కార్న్ తినడమంటే చాలా ఇష్టమట. షారూఖ్‌ఖాన్, కరీనాకపూర్‌లంటే పిచ్చి అభిమానం.

అంతవరకు 'హవేలీ' వైపు రావడానికి జనం భయపడేవారు.. 'నైజామ్' జమానా అది... జమీందారుల 'ఇలాఖా' (ప్రాంతం) అది... ఏదో పనికి వెళ్ళాల్సి వచ్చినా – చెప్పులు చేతిలో పట్టుకొని – గబగబా నడచి వెళ్ళేవాళ్ళు... అదీ, తల వంచుకొని...!

పులులు మా 'ఇంట' చేరి – ఆ 'రీతు'లను మార్చివేశాయి... ఇప్పుడు మా 'హవేలీ' – ఓ 'సంత'లా తయారైంది...!

– 'పులులు పెంచారట? నిజమేనా?' అని మా నాన్నగారిని కానీ, పెద్దన్నయ్య భావూసాహెబ్‌ను కానీ, చిన్నన్నయ్య బల్వంతరావును కానీ ప్రశ్నించే దమ్ములెవరికీ?

ఆ ధైర్యం ఎవరికీ వుండేది కాదు...!

కాని, కాలక్రమేణా 'హవేలీలో పెంచిన పులుల జంట' అన్న వార్త కర్ణోపకర్ణంగా హైద్రాబాద్‌లో సర్కారు దాకా పాకింది... ''పులులు ... ప్రభుత్వపు ఆస్తి. వాటిని ఏ 'బాగ్-ఏ-ఆమ్'లోనో ఉంచాలి... తప్పదు'' అన్న ప్రభుత్వపు ఆలోచనలు ఆర్డర్ కాయితాల రూపంలో మాకు అందసాగాయి.

''మీ చెంత గల పులుల జంటను సత్వరమే 'బాగ్-ఏ-ఆమ్' (ప్రభుత్వ ప్రాణి సంగ్రహాలయానికి) పంపే ఏర్పాట్లు చేయగలరు'' అన్న 'ఫర్మానా'లూ 'నోటీస్'లూ అప్పటి డెప్యూటీ కలెక్టర్ గారు పంపేవారు... వాటిని అంతే తాత్సారంగా మా నాన్నగారూ, పెద్దన్నయ్య భావూసాహెబ్ కలిసి 'చెత్తబుట్ట'లో పడేసేవారు.

ఆఖర్న ఓరోజు తెల్లారింది...!

ఉదయం ఎనిమిది గంటలవుతున్నాయి...!

పెద్దన్నయ్యా హాల్లో సాయిగా ఆసీనులై 'పాందాన్' ముందరేసుకుని, 'పాన్'లు నములుతూ కూర్చున్నారు. మా మాహోర్ పోలీస్ స్టేషన్ నుంచి 'జమాదార్' వచ్చాడు..

గౌరవప్రదమైన 'సలామ్' – వాలేకూమ్ సలామ్'లైనాయి.

ఇక్కడివీ – అక్కడివీ ... ఉబుసుపోక కబుర్లూ అయిపోయాయి...

మెల్లగా 'జమాదార్ సాబ్' ఓ ఖాకీరంగు కవర్ను అందించాడు భావూసాహెబ్‌కు... ఆయన దాన్ని చూసీ చూడనట్టు పక్కకు పెట్టేశారు...

మళ్ళీ కాసేపు... ఉబుసుపోక ముచ్చట్లు...!

విసిగిపోయిన జమాదార్ మెల్లగా అసలు ముచ్చట చెప్పాడు.

"ఆఖిర్ రాజాసాహబ్ ఇస్ ముసీబాత్ కే బారేమే జరూర్ కుఛ్ మునాసిబ్ సోంచే హోగే...!"

(రాజాగారూ, ఆఖర్న ఈ సమస్య గురించి ఏదో సముచితంగానే మీరు ఆలోచించే ఉండొచ్చు గదా...)

పెద్దన్నయ్య- ! ఆయన జీవితకాలంలో ఇలాంటి అనుభవాలు కోకొల్లలు...!

"క్యోం నహీ! జరూర్ సోంచా హై...! మై భీ ఇస్ బాతోం సే తంగ్ ఆగయా హుం... ఔర్... ఇస్కాక ఫైస్లా హీ కర్నా చాహతా హుం!" అన్నారు...

(అవునవునూ... ఆలోచించానులెండి.. నేను కూడా ఈ మాటలతో విసిగిపోయాను... ఓ నిర్ణయానికే వద్దామనుకుంటున్నాను...!)

జమాదార్ 'ఖుష్' అయిపోయాడు... 'వార్నీ! ఇంత సుళువుగా పని అయిపోతుందనుకోలేదు... ఎన్నో తిప్పలు పడాల్సి వస్తుందనుకున్నాను బాబోయ్' అని మనసులో ఎన్నో సంతోష తరంగాలు అలల్లా వచ్చినట్టు ఫీలయిపోయి వుండొచ్చు. పైపైకి మాత్రం అనేశాడు...

"వాహ్! నిజంగా మీరు చాలా ఉదాత్తులు రాజా సాహెబ్ గారూ! నేను ఎప్పుడూ అంటుంటాను... తెలివంటే మీదేనని! సరే...! మరి, పులుల జంట మా హైద్రాబాద్ 'బాగ్-ఏ-ఆమ్'కు ఎప్పుడు పంపిస్తారు? అం...అం...అంటే నేను పైనున్న పెద్దవాళ్ళకు తెలియజేయాలి కదా? మీకు తెలియందేముంది...?"

**"ఎవరక్కడ? రాజా!! ... జమాదార్ సాబ్ పులులకోసం వచ్చారు.. ఎప్పుడు పంపిస్తారూ? ఎప్పుడు పంపిస్తారూ... అని అడిగి సతమతమైపోతున్నారు పాపం...! వింటున్నారా? వాటిని బయటకు వదిలేయ్ వెంఠనే...! జమాదార్‌సాబ్ ఆయన వెంటే మన పులుల్ని తీసుకెళ్తారులే"**

అని లేనిపోని వినయాలు నటిస్తూ, పొడిపొడిగా డైలాగ్‌లు విసిరాడు...

భావూసాహెబ్‌కు వొళ్ళు మండింది... చిర్రెత్తుకొచ్చింది ఆ జమాదార్ నక్క వినయాలూ... అతిరేకపు డైలాగ్‌లూ విని...! అసలాయన, ఆయన్ని ఒత్తిపెట్టే మాటలు వినే రకమూ కాదు... ఓర్చుకునే మనిషి కాడు...! అందులో ఆ మర్యాద లేని అణాకానీ జమాదార్ మాటలు!!

భరించలేని కోపంతో ఎర్రపడ్డ మొహంతో గట్టిగా పిలిచాడు మా నౌకర్లను...

"ఎవరక్కడ? రాజా!! ... జమాదార్‌సాబ్ పులుల కోసం వచ్చారు.. ఎప్పుడు పంపిస్తారూ? ఎప్పుడు పంపిస్తారూ... అని అడిగి సతమతమైపోతున్నారు పాపం...! వింటున్నారా? వాటిని బయటకు వదిలేయ్ వెంఠనే...! జమాదార్‌సాబ్ ఆయన వెంటే మన పులుల్ని తీసుకెళ్తారులే"

భావూసాహెబ్ ఉగ్ర స్వరూపాన్ని మొదటిసారి చూసి కలవరపడ్డ 'జమాదార్ సాబ్' .. మా షికారీ రాజా బోను తాళం తీస్తున్నది చూసి, ఎక్కడ లేని భయంతో 'హైరానా'తో గజగజలాడిపోయాడు...

జమాదార్ సాబ్‌ను చూసి పులులు కూడా 'గాండ్రుమని' భీకరంగా గాండ్రించడం మొదలెట్టాయి... 'క్యా దోస్త్! కైసే హై? సబ్ కుఛ్ ఖైరియత్?'... అన్న భావాలే మా 'నరగా' - 'మోతీ'లవి...! (ఏం మిత్రమా? బాగున్నావా? అంతా కుశలమా?) అంటూ 'గుర్రు'మన్నాయి. రెండు కాళ్ళ పులి (భావూసాహెబ్) డైలాగ్‌లకే గడగడలాడిపోయిన నైజాం సర్కార్ 'జమాదార్ సాబ్' - అసలు సిసలు పంజాలున్న పులుల 'అరుపుల - గాండ్రు - డైలాగ్'లకు, బిర్రబిగుసుకుపోయి, పిచ్చెక్కినట్టు, వాయువేగంతో పారిపోయాడు....

ఆ తర్వాత 'జమాదార్ సాబ్' మా హవేలీ వైపు త్రోవ తొక్కలేదు.. హవేలీ వైపు కళ్ళెత్తి చూడలేదు.

మా 'హవేలీ'లోని నౌకర్లతో - షికారీ రాజా, టొహెల్‌సింగ్, మెహెరాజ్, బుఢన్, రెహెమాన్‌లు మటుకు ఆ 'జమాదార్ - ముచ్చట' చెప్తూ పొట్టచెక్కలయ్యేట్టు నవ్వుకునేవారు ... ఎన్నో రోజులు...!!

- డా. జె.పి. వైద్య


## మీ పిల్లల అందమైన చిరునవ్వు కోసం ముందు నుంచే ప్లాన్ చెయ్యండి

మీ పిల్లల చిరునవ్వుకు మించి అందం, ఆనందం, ఇంకేముంటుంది? ఆ చిరునవ్వు కాపాడు కోవడానికి కొంత శ్రద్ధ, కాస్త మీ సహకారం కావాలంతే! చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల నవ్వు గురించి ఆలోచించేది దాని అవసరం వచ్చినపుడే! ఆడపిల్లలైతే పెళ్ళి కోసమో, అబ్బాయిలైతే మరో కారణం చేతనో, హడావిడిగా దంతవైద్యుల్ని కలవడం, అవసరానికి పనయ్యేలా అత్యవసర కాస్మటిక్ చికిత్సలు, ఎంతో కొంత సరిచేసుకుని దాంతో తృప్తి పడటం; ఈ దుస్థితికి కారణం మొదటి నుంచి జాగ్రత్త పడకపోవటమే.

**తల్లి గర్భంలో నుంచే...**

గర్భంలో ఉన్నప్పుడు తల్లి తీసుకునే సమతుల్య ఆహారం, పోషక విలువలు పంటి తయారీపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. కొన్ని రకాల మందులు తినటం, తాగే నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండడం వల్ల పళ్ళు రంగుమారో, నల్లగానో పుడతాయి. చాలామందిలో గర్భంతో ఉన్నప్పుడు దంత చికిత్సలు చేసుకోకూడదన్న అపోహ వుంది. అది నిజం కాదు. సరైన వైద్యుడు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే, మంచి సౌకర్యాలున్న హాస్పిటల్‌లో ఎటువంటి చికిత్సనైనా చేసుకోవచ్చు.

**పాల పళ్ళపై నిర్లక్ష్యం తగదు...**

పిల్లలు పంటి సమస్యతో ఇబ్బంది పడుతుంటే ఎలాగూ పాలపళ్ళేకదా? వీటికి చికిత్స అవసరం లేదనో, వచ్చే పళ్ళు బాగా వస్తాయిలే అంటుంటారు. అందరు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే పాలపళ్ళ ఆరోగ్యం పైనే శాశ్వత దంతాల ఆరోగ్యం, అమరిక ఆధారపడి ఉంటాయి.



**ఆధునిక దంత వైద్యం**

డా॥ పి.వి. పార్థసారథి,
M.D.S.,F.A.A.C.D. (USA)

**తీవ్ర ప్రభావాన్ని చూపే దురలవాట్లు...**

నోట్లో వేళ్ళు పెట్టుకుని చప్పరించడం, పెదవులను కొరుకుతుండడం వంటి ఎన్నో అలవాట్లు ఎదుగుతున్న పిల్లల దవడ ఎముకపై, మొలుస్తున్న పళ్ళపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

**క్లిప్పులేసుకోవడానికి 14 సం॥ల వరకు ఆగాలా?**

అవసరం లేదు. ఆధునిక దంతవైద్యంలో సమస్య ఎప్పుడు కన్పిస్తే వెంటనే సరిచేసుకోవటం మంచిది. కొంతమంది ఎత్తుగున్నాయా, లేవా అని ఆలోచిస్తూనే సగం కాలం వృధాచేస్తారు. ఇప్పుడు అంత ఎత్తుగా లేకపోయినా దంత వైద్యుడిచే సలహా తీసుకొని మరింత వికృతంగా తయారవకుండా జాగ్రత్త పడచ్చుగా! తల్లిదండ్రుల్లో ఒకరికిగాని, ఇద్దరికి గాని ఎత్తు పళ్ళు వంకర పళ్ళు సమస్య ఉంటే పిల్లల విషయంలో మరింత జాగ్రత్త పడండి.

**పిల్లల మనోభావాలను దెబ్బతీసే సమస్యలు...**

పళ్ళు విరగడం, ఊడిపోవడం, రంగుమారి ఉండడం, ఎత్తుపళ్ళు లాంటి సమస్యలుంటే తోటివారిచే వెక్కిరింతకు గురవుతారు. చదువుల్లో వెనకబడటం, ఒంటరిగా ఉండడం, మానసిక పరిపక్వత లేకపోవడం జరుగుతుంటుంది. సరైన సమయంలో చికిత్స జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి.

**ఎదిగే పిల్లల దంత సమస్యలపై 'పార్థ' ప్రత్యేక శ్రద్ధ...**

పిల్లల ఎదుగుతున్నప్పుడు అందమైన చిరునవ్వు కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకొని చిన్ని చిన్ని చికిత్సలతో వంద శాతం మనం కోరుకున్న ఫలితాలను పొందవచ్చని పార్థ దంత వైద్యశాల నమ్ముతోంది. ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని తయారుచేసి వివిధ శాఖల స్పెషలిస్టులతో కలసి అద్భుత ఫలితాలను సాధిస్తోంది. ఇందులో M.D.S. డిగ్రీని పిల్లల దంత వైద్యంలో చేసి ప్రత్యేక శిక్షణ పొందిన పిల్లల దంతాల స్పెషలిస్టులు ఉన్నారు. వీరికి ఎదుగుతున్న పిల్లల కాస్మటిక్ సమస్యలపై మరింత అవగాహన ఉంది. అత్యాధునిక పరికరాలతో చేస్తున్న నాణ్యమైన దంత వైద్యం తక్కువ ఖర్చుతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంది.

**పార్థ దంత వైద్యశాల & రీసర్చి సెంటర్**

600/44/77. పెద్దకాపు లే ఔట్. తిరుపతి.
ఫోన్: 0877-2250555. 2250105